# రీటైల్ వ్యాపారాలకు 'గ్లోఫ్రూగల్' ఊతం

టీ.నగర్: దేశంలో వేగంగా అభివృద్ధి చెందుతున్న క్లౌడ్ రిసోర్స్ ప్లానింగ్ కంపెనీ గ్లోఫ్రూగల్ మంగళవారం క్రొత్తగా రీటైల్ఈజీ, సర్వ్ఈజీ, మేనేజ్ఈజీ అనే మూడు ఈజీ సూట్ ప్రొడక్ట్స్‌ను మంగళవారం ఆవిష్కరించింది. వీటి ద్వారా రీటైల్, రెస్టారెంట్, డిస్ట్రిబ్యూషన్ వ్యాపారాలకు ఉపయోగం చేకూరనుంది. కార్యక్రమంలో రీటైలర్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా, సీఈఓ కుమార్ రాజగోపాలన్ ముఖ్యఅతిథిగా పాల్గొని అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో ఏఐ, ఎంఎల్‌తో ప్రథమంగా ఎక్స్‌పీరియన్షియల్ డిజిటల్ స్టోర్‌ను ప్రారంభించారు. ఇందులో గ్లోఫ్రూగల్ ఫౌండర్, సీఈఓ కుమార్‌వెంబు పాల్గొన్నారు. కుమార్ రాజగోపాలన్ మాట్లాడుతూ సంప్రదాయ చిల్లర వ్యాపారాన్ని ఆధునిక వ్యాపారంతో కలిసి పనిచేసేందుకు గ్లోఫ్రూగల్ వీలు కల్పిస్తున్నట్లు తెలిపారు. దీని ద్వారా దేశంలోని కోట్లాది మంది చిల్లర వ్యాపారులు, ఎంఎస్ఎంఈలు బలోపేతం పొందేందుకు, అభివృద్ధి చెందేందుకు దోహదపడనున్నట్లు తెలిపారు. సమావేశంలో కుమార్ వెంబు ప్రసంగించారు.